సాక్షి పశ్చిమగోదావరి

ఆదివారం । 3 । సెప్టెంబర్ । 2023



ఊంజల్ సేవ

కాళ్ల: కాళ్లకూరులోని వేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శనివారం సహస్ర దీపాలంకరణ సేవ, అష్టోత్తర శతనామార్చన, ఊంజల్ సేవ (డోలోత్సవం)లు నిర్వహించారు.



శ్రీనివాసా.. గోవిందా

ద్వారకాతిరుమల: చిన వెంకన్న క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని వేలాదిగా భక్తులు తరలివచ్చారు. అన్ని విభాగాలూ రద్దీగా కనిపించాయి.

పారిజాతగిరిలో పూజలు



జంగారెడ్డిగూడెం: గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. శ్రావణ శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కుబడులు, ముడుపులు సమర్పించుకున్నట్టు ఈఓ మానికల రాంబాబు తెలిపారు.

న్యూస్‌రీల్

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా సులేమాన్



డాక్టర్ షేక్ సులేమాన్

నరసాపురం: నరసాపురం వైఎన్ కళాశాల పూర్వ అధ్యాపకుడు డాక్టర్ షేక్ సులేమాన్‌ను ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నామినేటెడ్ పోస్టులో నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. విద్యారంగంలో సులేమాన్ పలు సేవలందిస్తున్నారు. ఓ ట్రస్టు నిర్వహిస్తూ పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేస్తున్నారు. గతంలో వైఎన్ కళాశాలలో పీజీ అడ్మినిస్ట్రేటివ్ విభాగం హెచ్‌ఓడీగా పనిచేశారు. మినిస్ట్రీ ఆఫ్ హెచ్‌ఆర్‌డీ (న్యూఢిల్లీ) ఎడ్‌సిల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్‌గా రెండేళ్లపాటు పనిచేశారు. అనంతరం పదవీ విరమణ చేసిన ఆయన విశాఖ ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, కాకినాడ జేఎన్‌టీయూలో ఎడ్వయిజర్‌గా సేవలందిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఆయనకు నన్నయ వర్సిటీ ఈసీగా గౌరవం కల్పించింది. చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినిమిల్లి సత్యనారాయణ సులేమాన్‌కు అభినందనలు తెలిపారు.

అందుబాటులో డెంగీ పరీక్షలు



కె.నరేంద్రకృష్ణ

నూజివీడు: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు, వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగీ, మలేరియా పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వైద్యారోగ్యశాఖ జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ కె.నరేంద్రకృష్ణ తెలిపారు. నూజివీడులో శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కొందరు ఆర్‌ఎంపీలు ప్లేట్‌లెట్స్ పడిపోతే దానిని డెంగీ అని చెబుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ప్లేట్‌లెట్స్ తగ్గినంత మాత్రాన డెంగీ కాదన్నారు. చలితో కూడిన జ్వరం, తీవ్రంగా ఒళ్లు నొప్పులు, తలనొప్పి ఉంటే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్ష చేయించుకోవాలన్నారు. అక్కడ పాజిటివ్ వస్తే ఏరియా ఆస్పత్రి, జిల్లా ఆస్పత్రుల్లోని ల్యాబ్‌ల్లో ఎలీసా పరీక్ష చేసి నిర్ధారిస్తారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం గ్రామస్థాయిలోనే ఆరోగ్య పరీక్షలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయించవద్దని ప్రజలకు ఆయన సూచించారు.

జిల్లా అధికారుల 'పల్లె బాట'

ఏలూరు(మెట్రో): గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాల అమలు పర్యవేక్షణపై మండల ప్రత్యేక అధికారులు శనివారం పల్లె బాట పట్టారు. కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు జిల్లా మైనార్టీల సంక్షేమాధికారి, దెందులూరు మండల ప్రత్యేక అధికారి ఎన్ఎస్ కృపావరం మండలంలో విస్తృతంగా పర్యటించారు. జోగన్నపాలెంలో సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని స్వయంగా రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ పాఠశాలలో నాడు-నేడు కింద చేపట్టిన అదనపు తరగతి గదులు నిర్మాణాన్ని, గాలాయిగూడెంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి పనులు వేగిరపర్చాలని సూచించారు.

వైద్య సేవలపై ఆరా

ఏలూరు మండలంలోని తంగెళ్లమూడి, చొదిమెళ్ల సచివాలయాలను డీఎంహెచ్‌ఓ డి.ఆశ పరిశీలించి సేవలను అడిగి తెలుసుకున్నారు. చాటపర్రు పీహెచ్‌సీలో వైద్య సేవలను పరిశీలించారు. వైఎస్ఆర్ కంటి వెలుగు పరీక్షలను పరిశీలించారు.

పాల వెల్లువ రుణమేళా : పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి.నెహ్రూబాబు ముసునూరు మండలంలోని కొర్లగుంటలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో రుణ మేళాను నిర్వహించి, పాడి రైతులకు పశువులను అందించారు. పాల సేకరణ మరింత పెంచాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రభుత్వం పాడి రైతులకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జేడీ నెహ్రూబాబు అన్నారు.



తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెంలోని పోలీస్ ఐలాండ్ సెంటర్‌లో నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, నాయకులు



నరసాపురం రూరల్: మున్సిపల్ కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



పెనుగొండ: తూర్పుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీరంగనాథరాజు

సంక్షేమ శేఖరుడికి నీరా'జనం'

మహానేతకు జన నివాళి

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాల నిర్వహణ
- భారీ బైక్ ర్యాలీలు

సాక్షి ప్రతినిధి,ఏలూరు: జన హృదయ నేత.. జలయజ్ఞ ప్రదాత.. సంక్షేమం 'రాజ'సం.. అభివృద్ధిపై చెరగని సంతకం.. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి.. మహానేతకు 'పశ్చిమ'వాసులు ఘన నివాళులర్పించారు.. ఊరూవాడా ఆయన సేవలను స్మరించుకుంటూ నీరాజనాలు పలికారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా శనివారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులతో పాటు పెద్దెత్తున ప్రజలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

పశ్చిమగోదావరి జిల్లాలో..

- తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ ఐలాండ్, బస్టాండ్ సెంటర్, పార్టీ నాయకుడు కొట్టు విశాల్ ఆధ్వర్యంలో మసీదు సెంటర్, పెంటపాడు, తాడేపల్లిగూడెం రూరల్ మండలాల్లో వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని సంస్మరణ సభలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
- ఆచంట నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం చేశారు.
- నరసాపురం నియోజకవర్గంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు దర్బరేవు, స్టీమర్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
- భీమవరంలో వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజవర్గంలోని 10 మంది దివ్యాంగులకు ప్రభుత్వం అందించిన ట్రై మోటార్‌సైకిళ్లను పంపిణీ చేశారు.
- ఉండి నియోజకవర్గంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు నేతృత్వంలో ఉండి, ఆకివీడు, పాలకోడేరు, కాళ్ల మండలాల్లో పెద్ద ఎత్తున సంస్మరణ సభలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, పార్టీ నేతగోకరాజు రామరాజు తదితరులు పాల్గొన్నారు.
- పాలకొల్లు నియోజకవర్గంలో పార్టీ ఇన్‌చార్జి గుడాల గోపి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మల సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెల్లెం ఆనంద ప్రకాష్, గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.
- తణుకు నియోజకవర్గంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరంలో దివ్యాంగులకు ట్రై మోటార్ సైకిళ్లు అందిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



కాళ్ల: మండలంలోని పెద అమిరంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, శ్రీనివాసరాజు



పాలకొల్లు అర్బన్: ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంచిపెడుతున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి)



తణుకు అర్బన్: తణుకు రాష్ట్రపతి రోడ్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

ఏలూరు జిల్లాలో..

ఏలూరులోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంతో పాటు అన్ని నియోజకవర్గాల్లో సేవా కార్యక్రమాలు, భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఏలూరులోని కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని నేతృత్వంలో సభ నిర్వహించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు యల్లాపు మోజెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నాని ప్రారంభించారు. జిల్లాపరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో మేయర్ షేక్ నూర్జహాన్, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్ వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- కైకలూరు నియోజకవర్గంలోని కైకలూరు సంత మార్కెట్‌లో వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- పోలవరం నియోజకవర్గంలోని బుట్టాయగూడెం మండలంలో వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.
- ఉంగుటూరు నియోజకవర్గం గణపవరంలో వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణపవరం, నిడమర్రు మండలాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
- చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం బాపిరాజుగూడెం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం కాట్రేనుపాడు, గోపవరం గ్రామాల్లో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నూజివీడు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

'పోలవరం' ప్రదాత

డిప్యూటీ సీఎం కొట్టు

తాడేపల్లిగూడెం రూరల్: పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితమిచ్చిన నాడే వైఎస్సార్‌కు నిజమైన నివాళి అని డిప్యూటీ కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం తాడేపల్లిగూడెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం, పోలీస్ ఐలాండ్ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పట్టణ రూపురేఖలు మార్చడంతో పాటు రెండో ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తిచేశారన్నారు. రాష్ట్రాభివృద్ధికి, ఆస్తి విలువ పెరగడానికి కృషి చేశారన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు ప్రవేశపెట్టారని, అవి ఇప్పటికీ కొనసాగుతున్నాయన్నారు. అటువంటి మహానుభావులు జన్మతహా భగవంతుని రూపంలో వస్తారన్నారు. వైఎస్సార్ రికార్డులను బద్దలకొడుతూ సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని అన్నారు. గ్రామ స్వరాజ్య సాధన దిశగా ముందుకు సాగుతున్నారని, గడపగడపకు కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఇవేమీ పట్టించుకోని పచ్చమీడియా తప్పుడు ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఇంటికి పంపించినా బుద్ధి రాలేదని, 2024 ఎన్నికల్లో చంద్రబాబు భరతం పడతామని ముక్తకంఠంతో ప్రజలు చెబుతున్నారన్నారు.

యువతను రెచ్చగొడుతున్న పవన్

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



కుంచనపల్లిలో విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రంలోని యువతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చదివిస్తుంటే పవన్ కల్యాణ్ తన ప్రసంగాలతో రెచ్చగొడుతున్నాడని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విమర్శించారు. శనివారం రాత్రి తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉంటే చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌కు నచ్చడం లేదన్నారు. చంద్రబాబు ఇచ్చే స్క్రిప్టును చదువుతూ పవన్ ప్యాకేజీ స్టార్‌గా మారి రోజురోజుకూ ప్రజల్లో చులకన అవుతున్నాడన్నారు. జనసేనకు ఒక సిద్ధాంతం లేదన్నారు. వీర మహిళలకు, జన సైనికులకు, ప్రజలకు ఏం చేస్తాడో చెప్పడం లేదని దుయ్యబట్టారు. చంద్రబాబుకు రూ.118 కోట్లకు సంబంధించి ఐటీ శాఖ నోటీసులు జారీ చేసిందన్నారు. వేల కోట్ల కుంభకోణాల ద్వారా రూ.లక్షల కోట్లు దోచేశాడని విమర్శించారు. మరలా ఎన్నికలు సమీపిస్తుండటంతో కొత్త వాగ్దానాలు చేస్తున్నాడన్నారు. గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీనైనా అమలు చేస్తే ప్రజలు నమ్ముతారని, అయితే చంద్రబాబు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. దీంతో 2019 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, అయినా ఆయనకు బుద్ధి రాలేదన్నారు. సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీలకు కట్టుబడి రెండేళ్లు దేశాన్ని కరోనా వైరస్ గడగడలాడించినా వెనుకడుగు వేయకుండా సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. అది చూడలేని చంద్రబాబు ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల్ని సోమరిపోతులను చేస్తున్నాడని పచ్చమీడియా ద్వారా ప్రచారం చేయించారన్నారు. పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పురోగతిని చెప్పేంత వరకు దుష్ప్రచారాలను ఆపలేదన్నారు. వాటిని పక్కనపెట్టి ఇప్పుడు తాజాగా కొత్త వాగ్దానాలు చేస్తున్నాడన్నారు. చంద్రబాబు వంటి దుర్మార్గుడు ఎన్ని అయినా చెబుతాడని ప్రజలు గమనించాలన్నారు. ఏ నాయకుడి పాలనలో తమకు న్యాయం జరిగిందో ప్రజలు ఆలోచించాలని, రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగన్‌ను మరోమారు ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు.

నీటి ఎద్దడిని అధిగమించాలి

ఏలూరు(మెట్రో): జిల్లాస్థాయిలో నీటి ఎద్దడి సమస్య ఉంటే అధిగమించేందుకు ఇరిగేషన్ బోర్డు సమావేశాలు, వ్యవసాయ సలహాల మండలి సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శనివారం విజయవాడ నుంచి ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి ఇన్‌చార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. భూగర్భ జలాలు తగ్గిన కారణంగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ లావణ్యవేణి అధికారులతో మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలను ఈనెల15లోపు పూర్తిచేయాలన్నారు.

ఓట్ల తొలగింపులో అప్రమత్తం

కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): ఓట్ల తొలగింపులో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పునఃపరిశీలన చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఓటర్ల జాబితా నుంచి మృతులు, శాశ్వత వలసలు వెళ్లిన ఓటర్లను తొలగించే సమయంలో క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని పేర్కొన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించే ప్రక్రియలో అధికారులు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను విధిగా పాటించాలని, ఇతర కారణాలతో తొలగింపు జాబితాలోని గృహాలను కూడా పరిశీలించాలని ఆదేశించారు. వారి కుటుంబసభ్యులతో మాట్లాడి ఎంతకాలం క్రితం మృతి చెందారు, కారణాలు, శాశ్వతంగా వలసలు వెళ్లిన ఓటర్ల జాబితా తొలగింపు కోసం దరఖాస్తు చేసిన వారిని విచారించాలని పేర్కొన్నారు. సంబంధిత దస్త్రాలను పరిశీలించాలని, అక్కడ నమోదైన ఓటర్లు, ఓటు హక్కు పొందిన కాలం, శాశ్వత వలసలు వెళ్లిన కారణాలను క్షుణ్ణంగా విచారణ జరపాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. నివాసాల మధ్య మురుగు నీరు, చెత్తాచెదారం నిల్వలు ఉండకుండా చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే ప్రజారోగ్యం దెబ్బతింటుందని, పర్యావరణానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. పంచాయతీ అధికారులు గ్రామాల్లో పర్యటించి పర్యావరణాన్ని పర్యవేక్షించాలని కలెక్టర్ ప్రశాంతి కోరారు.

9న బీఎస్ఎన్ఎల్ అదాలత్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ బిల్లులు బకాయి పడ్డ వినియోగదారుల సౌకర్యార్థం జిల్లా, మండల న్యాయసేవాధికార సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 9న జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహిస్తున్నట్లు టెలికాం జిల్లా జనరల్ మేనేజర్ వి.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఏలూరు, నరసాపురం, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, కొవ్వూరు, చింతలపూడి, నిడదవోలు, జంగారెడ్డిగూడెం పరిధిలోని కోర్టుల్లో ఉదయం 10 గంటల నుంచి లోక్ అదాలత్ నిర్వహిస్తారని, అక్కడ బిల్లుల సమస్యలను వినియోగదారులు పరిష్కరించుకోవచ్చని సూచించారు. బకాయిలను ముందుగానే చెల్లించదలిస్తే సమీపంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయాల్లో, వివరాలకు 94947 08898, 94903 12777, 94404 33533, 94913 09678 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వేధింపులపై కేసు నమోదు

ఉండి: భర్త అత్త, మామ, బావ వేధింపులకు గురిచేస్తు న్నారంటూ ఓ వివాహిత పోలీసులను ఆశ్రయించింది. వాండ్రంకు చెందిన గేదెల జ్యోతి తనను భర్త దుర్గా ప్రసాద్, అత్తమామలు, బావ శారీరక, మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. ఎస్సై కే గంగాధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక స్వావలంబనతో ఎదగాలి

- ఉద్యాన వర్సిటీ వీసీ టి.జానకీరామ్
- చాక్లెట్ తయారీ యంత్రాల ప్రారంభం



ఉద్యాన కళాశాలలో చాక్లెట్ తయారీ యంత్రాలను ప్రారంభిస్తున్న వీసీ జానకీరామ్ తదితరులు

తాడేపల్లిగూడెం: మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి వీలుగా ఆర్థిక స్వావలంబనతో ఎదగడానికి డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అన్ని రకాలుగా సాయం అందిస్తుందని వర్సిటీ ఉపకులపతి డాక్టర్ తోలేటి జానకీరామ్ చెప్పారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆర్థిక సహకారంతో గ్రామాల మహిళలు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద కొనుగోలు చేసిన చాక్లెట్ల తయారీ యంత్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఉద్యాన కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చాక్లెట్ల తయారీలో మహిళలకు, యువతకు శిక్షణనిచ్చి కుటీర పరిశ్రమలను స్థాపించుకోవడానికి ఉద్యాన వర్సిటీ మార్గదర్శనం చేస్తుందన్నారు. దీనికోసం విశ్వవిద్యాలయం కల్పిస్తున్న సౌకర్యాలు, శిక్షణలు, పథకాలను సద్వినియోగం చేసుకుంటే మహిళలు రాణించడానికి అవకాశం కలుగుతుందన్నారు. తాడేపల్లిగూడెం, వెంకట్రామన్నగూడెం, చినతాడేపల్లి, పడాల గ్రామాలకు చెందిన మహిళలకు చాక్లెట్ల తయారీలో శిక్షణను ఇస్తామన్నారు. డీన్ ఆఫ్ హార్టీకల్చర్ ఏఎస్.పద్మావతమ్మ, ఎస్.సూర్యకుమారి, డి.వెంకటస్వామి, సలోమిసునీత, ఎ.మాధవి, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఎం.కల్పన, ఆర్‌వీ సుజాత పాల్గొన్నారు.

ఏలూరుకు నూతన శోభ

- కార్పొరేట్ లుక్‌తో మెడికల్ కాలేజ్
- క్లాస్‌లో సందడిగా వైద్య విద్యార్థులు



ఏలూరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రారంభమైన బోధన

ఏలూరు టౌన్: ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుతో ఏలూరు నగరం నూతన శోభను సంతరించుకుంది. వైద్య కళాశాల భవనం అద్దాల మేడలా తళుక్కుమంటూ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వైద్య విద్యార్థులు తరగతులకు ఉత్సాహంగా హాజరుకావడంతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. మెడికల్ కాలేజీ భవనంలో అత్యాధునిక సౌకర్యాలు, సెంట్రల్ ఏసీతో లెక్చర్ హాల్స్ విద్యార్థులకు ఆహ్వానం పలికాయి. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించటంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏలూరు జిల్లా వాసుల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటను నిలబెట్టుకుంటూ ఏలూరులో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలతో సెప్టెంబర్ 1 వైద్య విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ చేపట్టారు. ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు శనివారం క్లాస్‌లు ప్రారంభం అయ్యాయి. వైద్య కళాశాల ప్రిన్సిపల్, మెడికల్ ఎడ్యుకేషన్ అదనపు డైరెక్టర్ డాక్టర్ కేవీవీ విజయ్‌కుమార్ ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈనెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో 150 సీట్లు భర్తీ కావటంతో పాటు, అన్ని వసతులు సమకూరుతాయని అధికారులు చెబుతున్నారు.

● గడపగడపకు సంక్షేమం



తాడేపల్లిగూడెం రూరల్: కుంచనపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు



కాళ్ల: సీసలిలో శనివారం ఆర్టీసీ బస్సు అదుపుతప్పి మురుగుబోదె వైపు దూసుకెళ్లగా, డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. భీమవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏలూరు జిల్లా పెదలంక నుంచి నుంచి భీమవరం తిరిగి వస్తోంది. సీసలిలో సాయిబాబా గుడి సమీపంలోకి వచ్చేసరికి బస్సు స్టీరింగ్ రాడ్ ఊడిపోవడంతో అదుపుతప్పి మురుగుబోదె వైపు పొదల్లోకి దూసుకుపోయింది. ఆ సమయంలో బస్సులో డ్రైవర్, కండక్టర్‌తో పాటు చాలా మంది ప్రయాణికులు ఉన్నారు. ఘటన అనంతరం ప్రయాణికులను వేరే బస్సులో వారి గమ్యస్థానాలకు చేర్చారు.

బీచ్‌లో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

మొగల్తూరు: పేరుపాలెం బీచ్‌లో సముద్రస్నానానికి దిగి గల్లంతైన వ్యక్తి మృతదేహం కృష్ణా జిల్లా దివిసీమ ప్రాంతంలో లభ్యమైనట్లు ఎస్సై ఎం.వీరబాబు శనివారం చెప్పారు. ఆయన కథనం ప్రకారం గత నెల 31న ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొంత మంది స్నేహితులు పేరుపాలెం బీచ్‌కు వచ్చారు. సముద్రస్నానం చేస్తుండగా సత్యేంద్ర సింగ్ (26) అలల ఉధృతికి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు గాలిస్తుండగా కృష్ణా జిల్లా దివిసీమ ప్రాంతంలో సముద్రపు తీరానికి మృతదేహం కొట్టుకు రాగా సత్రేంద్ర సింగ్‌గా స్నేహితులు, కుటుంబ సభ్యులు గుర్తించారు. మృతుడి బంధువు కమలేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

క్లుప్తంగా

శాశ్వత భూ హక్కు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సర్వే రాళ్లు పాతుతున్న తహసీల్దార్ శేషగిరిరావు, సర్వేయర్‌లు

పెంటపాడు: జగనన్న శాశ్వత భూ హక్కు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జీవీ శేషగిరిరావు కోరారు. శనివారం ఆయన సర్వేయర్లు, వీఆర్వోలు, సిబ్బందితో కలిసి సర్వే పూర్తయిన రాచర్ల, మీనవిల్లూరు, బోడపాడు గ్రామాల్లో రాళ్లు పాతే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు పలు గ్రామాలకు సంబంధించి మ్యాప్‌ల ఆధారంగా ప్రత్యేక సర్వే చేసి క్షేత్రస్థాయిలో సరిచూస్తున్నామన్నారు. డీటీలు, ఆయా గ్రామాల వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న న్యాయమూర్తులు

తణుకు అర్బన్: ఈనెల 9వ తేదీన తణుకు కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు పరిష్కరించే దిశగా పోలీసు అధికారులు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కె.కృష్ణ సత్యలత అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు ఏలూరు 1వ అదనపు జిల్లా జడ్జి జి.రామగోపాల్ ఆధ్వర్యాన శుక్రవారం పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కక్షిదారుల మధ్య రాజీకి కృషి చేసి ఇరువర్గాలతో మాట్లాడి కేసుల పరిష్కారానికి పాటు పడాలని సూచించారు. సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.సాయిరామ్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పీవీఎస్ రంజిత్ కుమార్, స్పెషల్ మేజిస్ట్రేట్ పీఎస్ చిరంజీవి రావు, పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

హక్కులను తెలుసుకోండి

తాడేపల్లిగూడెం: అసంఘటిత కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు సూచించారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలు విషయాలను వివరించారు. కార్మికులు తమకున్న హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. దీనిపై సలహాలు, సూచనలు చేశారు. న్యాయపరమైన సహాయం అవసరమైనప్పుడు మండల న్యాయసేవా కమిటీని సంప్రదించాలన్నారు. ఉచితంగా న్యాయసాయం చేస్తామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.అప్పిరెడ్డి, ఎస్.విజయకృష్ణ, ఇజ్రాయెల్ రాజు, భాస్కరరావు, వై.నాగరాజు పాల్గొన్నారు.

వెంకన్నకు విశేష పూజలు

అత్తిలి: ఈడూరు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వరాల వేంకటేశ్వర స్వామివారికి శనివారం విశేష పూజలు చేశారు. తెల్లవారు జామున స్వామివారికి సుప్రభాతసేవ, తోమాలసేవ నిర్వహించారు. ఉదయం అర్చనలు చేసి, ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యాన పూజాధికాలు జరిపారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు కాలినడకన ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు దాత సహకారంతో అన్నదానం చేశారు.

నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వైఎస్ఆర్

- ఘనంగా రాజన్న వర్ధంతి వేడుకలు
- గ్రామగ్రామాన మహానేతకు ఘన నివాళి



తాడేపల్లిగూడెంలో వైఎస్‌ఆర్‌కు జోహార్లు అర్పిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు



తాడేపల్లిగూడెం మండలం ఎల్.అగ్రహారంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



మండపాకలో వైఎస్‌ఆర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



అత్తిలిలో వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఏలేటిపాడులో నివాళులర్పిస్తున్న నాయకులు



పెంటపాడులో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తాడేపల్లిగూడెం రూరల్: పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితమిచ్చిన నాడే మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నిజమైన నివాళి అని డిప్యూటీ కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం తాడేపల్లిగూడెంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం, పోలీస్ ఐలాండ్ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలను తీర్చిన వ్యక్తి వైఎస్‌ఆర్ అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కష్టాలు తీర్చడానికి వైఎస్‌ఆర్ పాదయాత్ర చేశారన్నారు. నాటి ఆయన పాదయాత్ర దేశంలోనే రాష్ట్ర చరిత్రను అగ్రస్థానంలో నిలిపిందన్నారు. వ్యవసాయ రంగానికి నాడు ఆయన అమలు చేసిన ఉచిత విద్యుత్ 19 ఏళ్లగా కొనసాగుతోందన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చడమే కాక ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించారన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పేదలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారన్నారు. వైఎస్‌ఆర్ రికార్డులను బద్దలకొడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. చరిత్రలో ఏ రాజకీయ పార్టీ ఎన్నికల తర్వాత ప్రజల ముందుకు వచ్చిన సందర్భం లేదన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం గడప గడపకు పార్టీ నాయకులను పంపుతూ ఇంకా ప్రజల సమస్యలు ఏమైనా ఉన్నాయా ? అని తెలుసుకుంటున్నారన్నారు. ఆయన పాలనలో ఏదో జరిగిపోతుందంటూ పచ్చ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. వీటిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాధన దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా గ్రామస్థాయిలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ఆంజనేయులు, వైస్ ఎంపీపీలు సూర్పని రామకృష్ణ, కట్టా రంగబాబు, ఎంపీటీసీ సభ్యుడు మార్లపూడి సుబ్బారావు, సర్పంచ్ ఎలిపే గాంధీ, సొసైటీ చైర్మన్లు వెలిశెట్టి నరేంద్రకుమార్, జడ్డు హరిబాబు, తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్, పెంటపాడు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

తాడేపల్లిగూడెం మండలంలోని ఎల్.అగ్రహారం, కడియద్ద, వెంకట్రావుపాలెం, వెంకట్రామన్నగూడెం, బంగారుగూడెం, మారంపల్లి, పుల్లాయగూడెం, పెద తాడేపల్లి, కృష్ణాయపాలెం, ఉప్పరగూడెం, మాధవరం, అప్పారావుపేట, జగన్నాథపురం, నవాబుపాలెం తదితర గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎల్.అగ్రహారంలో వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలను సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు మద్దుకూరి మెహర్ ప్రసాద్, సర్పంచ్ ఎలిపే గాంధీ తదితరులు పాల్గొన్నారు.

తణుకు మండలంలో..

తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం ముద్దాపురంలో జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణ దేవి, ఎంపీటీసీ సభ్యురాలు కామన కృష్ణవేణి, తుమ్మగంటి నాగ సత్యనారాయణలు గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండపాకలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు జంగం ఆనంద్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ వై.విజయమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు కాళ్ల సన్యాసిరావు, పెండ్యాల మణికంఠ, వేల్పూరులో సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీ సభ్యురాలు చంద్రు శ్యామల, గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ బండి పార్వతి, దువ్వ గ్రామంలో గ్రామ సర్పంచ్ అడ్డా బాబు, ఎంపీటీసీ సభ్యులు పెనుమాక అశోక్, శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తేతలి గ్రామంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, మాజీ సర్పంచ్ కోట నాగేశ్వరరావు, భూపతిరాజు రామకృష్ణ, దారం శ్రీను, కోట స్వామిజీ, కొమరవరం గ్రామంలో సర్పంచ్ కరిబండి రాజేష్, సొసైటీ అధ్యక్షుడు నిమ్మకాయల సురేష్‌బాబు, మహాలక్ష్మీ చెరువు గ్రామంలో సర్పంచ్ పాలా శ్రీను, ఎంపీటీసీ వెంకట దుర్గ, యర్రాయి చెరువు గ్రామంలో సర్పంచ్, నాయకులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

పేదల గుండెల్లో వైఎస్‌ఆర్‌కు సుస్థిర స్థానం

అత్తిలి: దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిర స్థానం పొందారని ఎంపీపీ మక్కా సూర్యనారాయణ అన్నారు. అత్తిలి బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబీబుద్దీన్, ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్, సర్పంచ్ గంటా విజేత నాగరాజు, ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు కూనపరెడ్డి జయరాజు, కందుల సత్యనారాయణ, మహిళా విభాగం అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. గుమ్మంపాడులో పార్టీ అధ్యక్షుడు నేలపాటి సుబ్బయ్య ఆధ్వర్యాన వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉన్నమట్ల శ్రీను ఆర్థిక సహకారంతో వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సర్పంచ్ వేగేశ్న ధన సత్యనారాయణరాజు, ఉప సర్పంచ్ రావూరి వెంకన్నబాబు, పార్టీ ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, ఏఎంసీ డైరెక్టర్ పెచ్చెట్టి రాము, బూత్ కన్వీనర్ యాళ్ల సాధు సుందరసింగ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సృష్టికర్త వైఎస్‌ఆర్

తణుకు అర్బన్: సంక్షేమ సృష్టికర్త మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య అన్నారు. వైఎస్‌ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని తణుకు రాష్ట్రపతి రోడ్డులోని రాజన్న విగ్రహానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, పార్టీ పట్టణాధ్యక్షుడు మంగెన సూర్య హాజరు కాగా, తణుకు ప్రభుత్వాస్పత్రిలో రోగులు పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందర రామరాజు ఆధ్వర్యాన ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెలగల అరుణ వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెంటపాడులో..

పెంటపాడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనా కాలం స్వర్ణయుగమని వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ జామి కృష్ణ, నాయకులు నల్లమిల్లి విజయానందరెడ్డి, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్‌లు అన్నారు. వైఎస్‌ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలో పలు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఇరగవరం మండలంలో..

ఇరగవరం: మండలంలోని ఇరగవరం, కొత్తపాడు, కత్తవపాడు, రేలంగి, తూర్పు విప్పర్రు, అర్జునుడుపాలెం, అయినపర్రు, అయితంపూడి, కంతేరు, కత్తవపాడు, కాకిలేరు, కె.ఇల్లిందలపర్రు, సూరంపూడి, గోటేరు, పేకేరు, ఏలేటిపాడు, పొదలాడ తదితర గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రేలంగి సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు సాహసోపేత నిర్ణయం

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లిలో మహిళకు పథకాలను వివరిస్తున్న డిప్యూటీ సీఎం

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రంలో 32 లక్షల మంది పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మాణం చేపట్టడం సాహసోపేతమైన నిర్ణయమని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం రాత్రి తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామంలో రెండో రోజూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవరత్నాలు ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. వయస్సు పైబడిన వృద్ధులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతి నెలా ఒకటో తేది తెల్లవారు జామున రూ.2,750లు పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే జనవరి నుంచి పింఛన్ రూ.3వేలు అందించనున్నట్టు చెప్పారు. కుంచనపల్లిలో ఏ గ్రామంలోనూ లేని విధంగా సీసీ రోడ్లు నిర్మించామన్నారు. మంచినీటి చెరువుకు ఏలూరు కాలువ నుంచి నీటిని తీసుకొచ్చామన్నారు. మహిళల కోరిక మేరకు గ్రామంలోనే వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని నిలబెట్టుకోవాలన్నారు. 2024 ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు, సొసైటీ చైర్మన్లు గుమ్మళ్ల తాతారావు, జడ్డు హరిబాబు, చిక్కాల సత్యనారాయణ, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతరావు కృష్ణారావు, మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్, తహసీల్దార్ వై.దుర్గాకిషోర్, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటేష్, డీఈ వీఎస్ వేణుగోపాల్, ఏపీఎం జీవీకేడీఎం లక్ష్మి, హౌసింగ్ ఏఈ వైవీ వెంకట్రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, డీడీవో ఆర్‌పీ బ్రహ్మం, వైఎస్సార్ సీపీ నాయకులు తాడేపల్లి మోషే, కనుపూరి ఉదయ భాస్కర్, ఉర్ల నవీన్, చిన్నం రమేష్, మేకా శ్రీను (నాని), జెర్రి నాగరాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

రూ.1.30 కోట్లతో అభివృద్ధి పనులు

తాడేపల్లిగూడెం రూరల్: పట్టణంలోని గొల్లగూడెం సెంటర్ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ వరకు ఇరువైపులా ఫుట్‌పాత్ నిర్మాణం, 34, 35వ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి సంబంధించి రూ.1.30 కోట్లతో చేపట్టనున్న పనులకు శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుట్‌పాత్ నిర్మాణంతో పాదచారులు, ఉదయాన్నే వాకింగ్ చేసే వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. హౌసింగ్ బోర్డు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటానని భరోసానిచ్చారు. అనంతరం లైబ్రరీ వద్ద 34, 35వ వార్డుల సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గాలను చూపారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ శామ్యూల్‌కు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ కుబియా నాయక్, ఏఈ ఎస్.వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కొలుకులూరి ధర్మరాజు, కాగితపు రమాదేవి, తెన్నేటి జగ్జీవన్, నాయుడు, దింటకుర్తి లీలావతి, శీలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు సహకరించాలి

తణుకు అర్బన్: పట్టణంలో దోమల నిర్మూలనకు మున్సిపాలిటీ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని కమిషనర్ కేటీ సుధాకర్ కోరారు. తణుకులోని పలు ప్రాంతాల్లో దోమల వ్యాప్తిపై అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో ఉన్న నీటి నిల్వల్లో ఫిషరీస్ డిపార్టుమెంట్ నుంచి సేకరించిన దోమలను తినే గంబూషియా చేప పిల్లలను విడిచిపెట్టినట్లు చెప్పారు. ఈ చేపలు నీటిలోని దోమల లార్వాను తినేస్తాయని తెలిపారు. వ్యర్థాలను డ్రెయినేజీల్లో పారవేయకుండా చూడాలని, ఇంటి పరిసరాల్లో అవసరం లేని నీటి నిల్వలను ఉంచరాదని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంబూషియా చేపలతో దోమలకు చెక్

తాడేపల్లిగూడెం: మురుగు కాలువల్లో గంబూషియా చేపలను వదలడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా నివారించవచ్చని మలేరియా అధికారులు తెలిపారు. జిల్లా మలేరియా అధికారి ఆదేశానుసారం పట్టణంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు ఆధ్వర్యాన యాగర్లపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఎస్.అమృత పర్యవేక్షణలో మురుగు కాలువల్లో చేపలను వదిలారు. 14 వార్డులలో ఈ చేపలను వదిలారు. కీటక జనిత వ్యాధుల నిర్మూలనలో భాగంగా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వార్డు ఆరోగ్య కార్యదర్శులు, ఆరోగ్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యాన నిరసన

తాడేపల్లిగూడెం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నెత్తిన వివిధ రూపాల్లో పెనుభారాలను మోపుతున్నాయని సీపీఎం నాయకులు విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్న ఆ పార్టీ నాయకులు శనివారం భాగ్యలక్ష్మి పేట, సీతారాం పేట, రామచంద్రరావు పేట యాగర్లపల్లి, కొబ్బరితోటలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నాయకుడు కర్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు వైద్యసేవలను విస్తృత పర్చాలి

తాడేపల్లిగూడెం: పేదలకు వైద్యసేవలను విస్తృత పర్చాలని పలువురు వక్తలు కోరారు. తాడేపల్లిగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన వీటీ రామ్‌కుమార్, వీవీ లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వీవీ లక్ష్మీనారాయణ ఆర్థిక సహకారంతో కడకట్ల జనతా ఆసుపత్రిలో ఉచిత షుగర్ వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. 97 మందికి వైద్యపరీక్షలు చేశారు. క్లబ్ అధ్యక్షుడు వంగపండు రామమోహనరావు, కార్యదర్శి చిన్నం జగదీష్, ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పదాల వృద్ధాశ్రమంలో..

తాడేపల్లిగూడెం: కమ్యూనిటీ పారా మెడికల్స్, ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన పదాల వృద్ధాశ్రమంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. 65 మందికి పరీక్షలు చేశారు.